సాక్షి

మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.







e-paper
click to download

# లండన్‌లో ఘనంగా ఉగాది, 'తాల్' వేడుకలు



లండన్: ఉగాది వేడుకలతోపాటు తెలుగు అసోషియేషన్ ఆఫ్ లండన్(తాల్) సంస్థ వారికోత్సవం ఏప్రిల్ 18న లండన్‌లోని రెడ్‌బ్రిడ్జిహాల్‌లో ఘనంగా జరిగింది. వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో తెలుగు సినీ హాస్యనటుడు బహ్మానందం, బ్రిటన్ ఎంపీ మైక్ గాప్స్ ముఖ్యఅతిథులగా పాల్గొన్నారు.

'మా తెలుగు తల్లికి మల్లెపూవు దండ' గీతం ఆలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం బ్రిటన్‌లో మరణించిన తెలుగువారి కోసం రెండు నిమిషాలపాటు మౌనం వహించారు. సినీనటులు శోభన్‌బాబు, కాంతారావు, నిర్మలమ్మ, రచయిత కేవైఎన్ పతంజలిల మృతికి సంతాపం తెలిపారు.

బ్రిటన్‌లో 30సంవత్సరాలుగా వైద్యవృత్తిలో కొనసాగుతూ



కార్టూన్
బ్లాగ్స్
సండే క్లాసిఫైడ్స్
పెళ్ళిచూపులు
ఈ - పేపర్

Bharat Matrimony
Eg : 21, Reddy Girl
SEARCH



వివిధ ఆవిష్కరణలు చేసిన డాక్టర్ జీవీ రెడ్డికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్‌తో అవార్డు ఇచ్చి సత్కరించారు. హాస్యబ్రహ్మగా పేరొంది, గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించినబహ్మానందాన్ని సినీరంగంలో చేసిన కృషికిగాను 'కల్చరల్ ఎక్స్‌లెన్స్ అవార్డు'తో గౌరవించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన మైక్‌గాప్స్ తాల్‌కు మద్దతు తెలుపుతూ, లండన్‌లో తెలుగు గ్రంథాలయం ఏర్పాటుకు కృషిచేస్తానని హామినిచ్చారు. లండన్‌లోని తెలుగువారు సాధిస్తున్న విజయాలను, తాల్ సేవలను ప్రశంసించారు. తాల్ సంచికను తాల్ చైర్మన్ ట్రస్టీ బీ రామానాయుడు విడుదలచేశారు. తాల్ సంచిక 'మాతెలుగు' సంపాదకుడు, తాల్ సాహితి కార్యదర్శి మధవ తురుమెళ్ల 'తెలుగు పలుకు' పాఠశాల గురించి వివరించారు. వివిధ కళాకారులు చేసిన తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బ్రహ్మానందం తన ప్రదర్శనతో ఆహూతులను కడుపుబ్బ నవ్వించారు.

ఈ వేడుకలకు దాదాపు 600 మంది హాజరయ్యారు. తాల్ అధ్యక్షుడు డాక్టర్ రాములు దాసోజు, ఉపాధ్యక్షుడు మశ్రీష్‌కుమార్ చదలవాడ, కోశాధికారి శ్రీధర్ వానంలు కార్యక్రమ ఆహూతులను సాదరంగా ఆహ్వానించారు.

Back to Listing Page

(0) Comments so far

### కామెంట్స్

Post Your Comments:

Submit